క్యాంప్ కార్యాలయంలో హోలీ సంబురాలు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 23 : హోలీ పండుగను పురస్కరించుకొని వనపర్తి క్యాంపు కార్యాలయంలో శనివారం బంజారా మహిళలు నృత్యాలతో వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వేడుకల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆటపాటలు ఆడి ఉత్సాహంగా గడిపారు. మహిళలకు హోలీ కానుకలు ఎమ్మెల్యే అందజేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని మహ్మదీయ మసీదులో శనివారం జరిగిన ఇఫ్తార్ విందులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రహీం, ముస్లిం మత పెద్దలు ఉన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలి

- వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

సమావేశంలో మాట్లాడుతున్నఆ దనపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, మార్చి23(నమస్తే తెలంగాణ): వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జెడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి ఆర్డీవో, డీపీవోలతో శనివారం వెబెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏమైనా మరమ్మతులుంటే ఈనెల 31వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. తాగునీటి సమస్యలు వివరించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ ఎదుట కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ల ఫోన్‌నెంబర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, ఇప్పటి వరకు జరిగిన పనుల వారీగా చూస్తే చాలా తక్కువగా కూలీల నమోదు ఉందన్నారు. కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి కూలీల సంఖ్యను పెంచేలా ఏపీవోలు సమన్వయం చేయాలన్నారు. సమావేశంలో అదనపు డీఆర్‌డీవో నాగేంద్రయ్య, డీపీవో రమణమూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల సందర్శన

అమరచింత, మార్చి 23: మండలంలోని చంద్రఘడ్, కృష్ణంపల్లి గ్రామాలను శనివారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మండల ప్రత్యేకాధికారి సూల్తన్, ఎంపీడీవో శ్రీనివాసులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రఘడ్ గ్రామంలో లోక్‌సభ ఎన్నికలకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్, పాఠశాల, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డు, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో తాగునీటి ఎద్దడి విషయాలను తెలుసుకొని అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో నర్సింహయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సరిత, దాస్, ఈజీఎస్ అదికారులు రఘు, వెంకటేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ ఉన్నారు.

పులకుర్తి తిరుమల్‌రెడ్డికి ఘననివాళి

నివాళులర్పిస్తున్నసువ ర్ణమ్మ, విద్యార్థులు, నాయకులు

అయిజ, మార్చి 23: నడిగడ్డ జన హృదయ నేత దివంగత పులకుర్తి తిరుమల్ రెడ్డి వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్తనూర్ లోని తిరుమల్‌రెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి పులకుర్తి సువర్ణమ్మ, వివిధ పార్టీల నేతలు, అభిమానులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. తిరుమల్‌రెడ్డి లేని లోటు నడిగడ్డ ప్రజానికానికి తీరదని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు, మండలంలో ని పలు గ్రామాల్లో అభిమానులు తిరుమల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పులకుర్తి గౌతంరెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ సీతారారెడ్డి, పత్తి యుగంధర్, వెంకట్రాములు పాల్గొన్నారు.

WANTED TEACHING & NON-TEACHING STAFF

Wanted Senior & Junior Lecturers to teach (Inter + EAPCET + NEET + JEE Mains) for the following subjects specified. Salary is Negotiable for the experienced and deserving Candidates.

Subject	No.of posts	Non - Teaching staff	No. of posts
English	02	Tutors	04
Telugu	01	Male Wardens	04
Sanskrit	01	Female Wardens	04
Maths	04	Computer Operator	01
Commerce	01		
Physics	03		
Chemistry	03		
Botany	01		
Zoology	01		
Economics	01		
Civics	01		

Send your resume to the Principal or email: cvraman96@gmail.com or Whatsapp : 9010657875, 8686002333 on or before 25-03-2024.

C V RAMAN JUNIOR COLLEGE WANAPARTHY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.

NT-327958-All

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.

NT-311873-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తృణ ధాన్యాలలో పోషకాలు

- సీడీపీవో కమలాదేవి
- ఘనంగా పోషణ్ పక్షోత్సవాలు

తుపత్రాలలోమా ట్లాడుతున్నసీ డీపీవోకమ లాదేవి

అయిజ, మార్చి 23: తృణ ధాన్యాలలో పోషక పదార్థాలు అధికంగా ఉంటాయని సీడీపీవో కమలాదేవి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ –2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు పోషక పదార్థాలు లభించే తృణ ధాన్యాలను రోజువారీ ఆహారంలో తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం లభించే పదార్థాలను తీసుకోవడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తాజా పండ్లు, కూరగాయలను ఆహారంగా తీసుకోవడంతోపాటు యాంటీ నాటల్ చెకప్‌లు చేయించుకోవాలన్నారు. బాలింతలు కాన్పు జరిగిన గంటలోపే చిన్నారులకు ముర్రుపాలు అందించాలన్నారు. ముర్రుపాలు శ్రేష్టమైనవన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు పట్టించాలన్నారు. అంతకుముందు పోషకాహారం, ఆహార పద్ధతులు థీమ్‌లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీంద్ర, సూపర్‌వైజర్ యామిని, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

విధిగా పోషకాహారం తీసుకోవాలి

మల్దకల్, మార్చి 23 : గర్భిణులు పోషకపదార్థాలతో పాటు చిరుధాన్యాలను భుజించాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటాడని సీడీపీవో కమలదేవి అన్నారు. మండలంలోని బిజ్వారం అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చిన గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని టీచర్లకు సూచించారు. మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులకు సూచించారు. గర్భిణులు కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం గుడ్డు , కూరగాయలతో చేసిన వంటలను భుజించాలన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు మండలకేంద్రంలో ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న గర్భిణుల వద్దకు వెళ్లి పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాణి, అంగన్‌వాడీ టీచర్లు పార్వతమ్మ, వరలక్ష్మి, లక్ష్మీదేవి, లక్ష్మీరంగమ్మ, సుజాత, సురేఖ, నవీన, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 23: ఎర్రవల్లి చౌరస్తాలోని అంగన్‌వాడీ–1 సెంటర్‌లో శనివారం డీడబ్ల్యూవో సుధారాణి, సీడీపీవో సుజాత, సెక్టర్ సూపర్‌వైజర్ సంధ్య, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం, చిరుధాన్యాలు, చిరుధాన్యాలలో ఉండే పోషకాలు, చిరుధాన్యాలు తీసుకోవడంతో కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రానికి గద్వాలకు చెందిన రాజశేఖర్ టీవీ, కుర్వ నర్సింహులు కూలర్, అంగన్‌వాడీ టీచర్ భువన్వేరి భర్త జ్ఞాపకార్థం చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, పొదుపు సంఘం మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

అలంపూర్, మార్చి 23: పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని మండల వైద్యాధికారిణీ ప్రసూణారాణి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అక్కమ్మ, శ్యామల, సురేఖ, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితలు పాల్గొన్నారు.

అలంపూర్‌లో పౌష్టికాహారంపైఅవ గాహనకల్పి స్తున్న మహిళలు

ఎర్రవల్లి చౌరస్తాలో ప్రమాణం చేస్తున్నఅం గన్‌వాడీ టీచర్లు

బిజ్వారంలోగర్భిణులతో ప్రతిజ్ఞచేయి స్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

యండమూరిని సన్మానిస్తున్న కళావేదికనా యకులు

యండమూరికి ఘన సన్మానం

వనపర్తి టౌన్, మార్చి 23: ప్రముఖ నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌ను సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ నవల రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా తెలుగు ప్రజలకు చాలా సుపరిచితుడని మూడు దశాబ్దాల పాటు ఆయన రాసిన నవలలు ఆకర్షించాయన్నారు. సన్మానం చేసిన వారిలో సాహితీ కళావేదిక ప్రతినిధులు బైరోజు చంద్రశేఖర్, జనజ్వాల , గణేశ్‌కుమార్, మద్దిలేటి, శ్యాం, నాగరాజు ఉన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

పాన్‌గల్,మార్చి 23:గ్రామాల్లో ఉపాధికూలీల సంఖ్య పెంచి పనులు వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ అదనపు పీడీ నాగేంద్రం, తాసీల్దార్ శుభాష్‌నాయుడు, ఎంపీడీవో కోటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కేతేపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ చేపడుతున్న ఉపాధిహామీ పనులు పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయాన్నే పని ప్రదేశానికి చేరుకొని కేటాయించిన పనులను పూర్తి చేసుకోవాలని కోరారు. అనంతరం తెల్లరాళ్లపల్లి గ్రామంలోని పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించి ల్యాండ్ సమస్యను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీటీ అశోక్‌నాయుడు, సర్వేయర్ నవీన్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేశ్ పాల్గొన్నారు.

ఘనంగా జర్నలిస్ట్‌ల దినోత్సవం

వనపర్తి టౌన్, మార్చి 23 : జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో టీయూడబ్ల్యూజే ఐజేయూ సంఘం ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్ట్‌ల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం జర్నలిస్ట్‌ల సమస్యలపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరుకాగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై కాలయాపన చేస్తూ వస్తున్నాయని ఐజేయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుగౌడ్, మాధవరావు అన్నారు. కార్యక్రమంలో ఐజేయూ సీనియర్ నాయకులు పౌర్ణారెడ్డి, ఉశన్న, శ్రీనివాసరావు, ప్రశాంత్, బాస్కర్, బాల వర్ధన్, తేజ, ఆంజనేయులు, వహీద్, రాజు, శ్రీనివాస్‌గౌడ్, పరశురాం, కిరణ్, విజయ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఇష్టారాజ్యంగా సీసీరోడ్డు పనులు

అమరచింత, మార్చి 23 : మండలంలోని ధర్మాపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో మొత్తంగా రూ.15 లక్షలతో 403 మీటర్ల మేర చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ రవీందర్‌రెడ్డి మూడురోజులుగా పనులు చేస్తుండగా కనీసం క్యూరింగ్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆంజనేయ ఆలయం నుంచి కుర్వ నర్సింహ ఇంటి వరకు, అలాగే వడ్డె రాయప్ప ఇంటి నుంచి నందికొండ వెంకటన్న ఇంటి వరకు నాలుగు చోట్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నా ఒకే చోట క్యూరింగ్ చేసేందుకు కూలీలను ఏర్పాటు చేసి మిగిలిన చోట చేయడం లేదని వాపోతున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి నర్సింహయ్య అందుబాటులో లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి రజిక్ వివరణ కోరగా క్యూరింగ్ చేసేందుకు గుత్తేదారు సిద్ధంగా ఉన్నారని మోరం అందుబాటులో లేకపోవడంతో కాస్తా అలస్యం జరిగిందని శనివారం సాయంత్రం వరకు మోరం తెప్పించి సీసీ రోడ్డు పనులు చేసిన అన్ని చోట్ల క్యూరింగ్ చేయిస్తామన్నారు.

విరాళం అందజేత

కొత్తకోట, మార్చి23 : మండలంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో కోటి శివలింగాల ప్రతిష్ఠాపన కోసం బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు బీమా ప్రసన్న లక్ష్మి, బీమా మురళి దంపతులు రూ. 27,116 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. 11వేల శివలింగ ప్రతిష్ఠాపన కోసం ఈ విరాళాన్ని సేకరిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శేఖరయ్య, మహేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో జగదీష్, అనిల్ ఉన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

- డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు

అమరచింత, మార్చి 23 : నేరాల నియంత్రణకు పోలీసులు చేస్తున్న వాహనాల తనిఖీకి ప్రజలు సహకరించాలని డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు కోరారు. శనివారం మండలకేంద్రంలోని బీసీ కాలనీలో డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆత్మకూర్ సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేశ్ 60మంది పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంట్రాక్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ వాహనాల ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు వెంకట్‌రెడ్డి, బాలకిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ షేక్‌దాదాషావలి, సిబ్బంది అరవింద్, సహదేవుడు, పాషా, వేణుగోపాల్, పురుషోత్తం, అప్సర్, రాజురెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్నడీ ఎస్పీవెం కటేశ్వర్‌రావు

క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన

పెబ్బేరు, మార్చి 23 : పెబ్బేరు పీహెచ్‌సీలో శనివారం క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 2025 నాటికి టీబీ రహిత సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో వైద్యశాఖ అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. రోగులకు నిక్షయ్ పోషణ్ అభియాన్ పథకం కింద పోషకాహారానికి నెలకు రూ.500 అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూపారాణి, రాజశేఖర్ పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, మార్చి23: మండలంలోని కేతేపల్లిలో హెల్త్ సూపర్‌వైజర్ సుమనశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రాంచందర్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది శనివారం ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, లక్షణాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించి టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు.

మత్స్య కళాశాల విద్యార్థుల రక్తదానం

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పెబ్బేరు, మార్చి 23 : పెబ్బేరులోని మత్స్య కళాశాలలో శనివారం విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. వారంరోజులుగా ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం కార్యక్రమంలో భాగంగా ఆరో రోజున వనపర్తి ప్రభుత్వ దవాఖాన వారి సహకారంతో విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం మహాదానమని అన్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారి దేవానంద్ మాట్లాడుతూ రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది ముత్తప్పఖవి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కేటీదొడ్డి, మార్చి 23 : మండలంలోని సుల్తాన్‌పురం గ్రామానికి చెందిన 10 మంది, నందిన్నె గ్రామానికి చెందిన 18 మంది బడి బయట పిల్లలను ఈ నెల 4 తేదీన ఎంవీఎఫ్ సిబ్బంది గుర్తించి నందిన్నె జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అయితే సుల్తాన్‌పురం నుంచి బడికి వచ్చే పిల్లలకు రాకపోకలు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో ఎంవీఎఫ్ సిబ్బంది దాతల సహకారంతో సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంవీఎఫ్ చీఫ్ కో–ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లల చదువులు ఆగంకాకూడదనే ఉద్దేశంతో దాతల రూపంలో ముందుకొచ్చిన ధరూర్ ఏపీజీవీబీ మేనేజర్ విశాల్, ఫీల్డ్ ఆఫీసర్ కిశోర్, హుస్సేన్, గంగన్‌పల్లి పైటాల నర్సింహులుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ యుగేందర్‌గౌడ్, కో కన్వీనర్ బడేసాబ్, మల్లేశ్, గోవిందు, మథర్స్ కన్వీనర్ సుశీలమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ శేఖర్, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ సాయికుమార్, మండల కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంవీ ఫౌండేషన్‌బృందం

విప్లవయోధులకుజో హార్లు

వనపర్తి టౌన్/ ఆత్మకూరు/ ఖిల్లా ఘణపురం/వీపనగండ్ల/కొత్తకోట/వడ్డేపల్లి/పాన్‌గల్, మార్చి 23: స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన యోధులు రాజ్‌గురు, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌లు అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాజ్‌గురు, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని శనివారం ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో వివిధ మండలాల్లో ఆయా గ్రామాల్లో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆత్మకూరు డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కమ్మరి గోపి ఆధ్వర్యంలో వీప్లవ కెరటాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు మండలంలోని బొల్లారం, గోపల్‌దిన్నెలో శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల వర్ధంతిని నిర్వహించారు. కొత్తకోట పట్టణంలోని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాంతినగర్‌లో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, టీజేఎస్ నాయకులు మండ్ల దేవన్ననాయుడు, బాలస్వామి , గంధం నాగరాజు, బాలేమియా, పరమేశ్వరాచారి, సత్యంచారి, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తక్షశీలారెడ్డి, బుచ్చన్న, రమేశ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వెంకటేశ్, భాను, ప్రణయ్, అశోక్, సాయి మణికంత, రాకేశ్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గోపాల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, ఆశన్న, చంద్రయ్య, ప్రభాకర్‌రెడ్డి, చల్మారెడ్డి, నిరంజన్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, భాను, ప్రణయ్, అశోక్, సాయి మణికంత, రాకేశ్ , కురుమన్న, నాగన్న, రమేశ్, నరేశ్, వెంకటేశ్, వెంకటయ్య, ఇజ్రాయిల్, శ్యామ్, నర్సింహ, విజయ్, రాములుయాదవ్, ఆటోడ్రైవర్లు, రాజుగౌడ్, నరేశ్, మురళీకృష్ణ, శివకుమార్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు

చోరీ కేసు ఛేదించిన పోలీసులు

గోపాల్‌పేట, మార్చి 23 : మండలకేంద్రంలోని భారతమ్మ ఇంట్లో ఈనెల 18వ తేదీన చోరీ జరిగింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం ఉదయం ఓ వ్యక్తి అనుమానంగా సంచరిస్తుండగా పోలీసులు అతడిని పట్టుకొని తనిఖీ చేయగా అతడి వద్ద నుంచి వడ్డాణం, కాళ్ల కడియాలు, గొలుసులు లభించాయి. అతడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వనపర్తి సీఐ నాగభూషణ్‌రావు సమక్షంలో విచారించగా తన పేరు లింగస్వామి అని, రేవల్లి మండలంలో శానాయిపల్లి తన ఊరు అని, భారతమ్మ ఇంట్లో చోరీ చేసింది తానేనని ఒప్పుకున్నాడు. ఇది ఇలా ఉండగా ఇతడు దొంగిలించిన వస్తువులు బిజినేపల్లి మండలకేంద్రానికి చెందిన యుగేందర్‌కు ఇవ్వగా అతడు ఆ వస్తువులను ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్లు పెట్టి డబ్బులు తీసుకున్నాడు. వీరిద్దరిని విచారించిన పోలీసులు లింగస్వామి నుంచి 35తులాల వడ్డాణం, 50 తులాల వెండి కాళ్ల కడియాలు, 15 తులాల గొలుసులు 3 మాసాల బంగారు ఉంగరం స్వాధీనం చేసుకున్నారు. అలాగే యుగేంధర్ నుంచి ముత్తూట్ ఫైనాన్